క్లుప్తంగా

అమ్మపాళెం సర్పంచ్‌కు కలిమిలి పరామర్శ



వెంకటగిరి రూరల్ : అమ్మపాళెం పంచాయతీ సర్పంచ్ తుమ్మూరు మస్తాన్ తల్లి పాపమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నాయకుడు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి గురువారం మస్తాన్ ఇంటి వద్దకు చేరుకున్నారు. పాపమ్మకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తలపల మల్లికార్జున్, కొండూరు వెంకటరత్నం రాజు, సిద్దవరం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారంలో రైతు మిత్ర సభ్యుడు



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తిరుమలరావు

బాలాయపల్లి(సైదాపురం) : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇందులో భైరవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ క్రాంతి పథం రైతు మిత్ర సభ్యుడు తిరుమలరావు పాల్గొంటున్నారు. అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి



గూడూరు రూరల్ : పదో తరగతిలో 532 మార్కులు సాధించిన స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సంధ్యకు బలిజ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు రూ.7 వేలు నగదు బహుమతి అందజేశారు. సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కందికట్ల రాజేశ్వరి విద్యార్థినికి నగదు అందజేసి అభినందించారు. సంఘం కన్వీనర్ సారంగం సులక్ష్మి మాట్లాడుతూ తల్లిని కోల్పోయిన విద్యార్థిని సంధ్య ఉన్నత చదువుకు తమ సంఘంతోపాటు సునీతా సేవా సంస్థతో కలిసి చేయూత ఇస్తామన్నారు.

ముత్యాలమ్మకు నెల పొంగళ్లు

చిల్లకూరు:తూర్పుకనుపూరులో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో గత నెల 2న అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో గురువారం నెల పొంగళ్లు పెట్టారు. తూర్పుకనుపూరు పంచాయతీలోని తూర్పుకనుపూరు, ఈదులవారిపాళెం, పోసినవారిపాళెం, రావులవారిపాళెం, కొమరావారిపాళెం గ్రామాలకు చెందిన మహిళలు పోలేరమ్మ గుడి వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పొంగళ్లు పెట్టారు.

ఆర్థిక సాయం

రాపూరు: మండలంలోని రామిరెడ్డిపల్లికి చెందిన గిరిజన మహిళ భూపతి రమణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె అంత్యక్రియల కోసం భర్త భూపతి అంకయ్యకు గురువారం రూ.5 వేలను జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటరమణారెడ్డి, అంకయ్యయాదవ్ అందజేశారు. మునీంద్రయాదవ్, మునిప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిమ్మ మొక్కల నరికివేత

రాపూరు : కోటురుపాడు గ్రామ సమీపంలో 150 నిమ్మ మొక్కలను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారని బాధితుడు మతకాల నరసయ్య గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ తాను ఒకటిన్నర ఎకరాల్లో సంవత్సరం క్రితం 150 నిమ్మ మొక్కలు నాటినట్టు పేర్కొన్నారు. బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మొక్కలను నరికేశారని వాపోయారు.

సైదాపురం : ఊటుకూరు బ్యాంకు ముందు వేచి ఉన్న వృద్ధులు



కోటలో సిండికేట్ బ్యాంక్ వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు



చిల్లకూరు : ఏపీజీబీలో నేల మీద కూర్చున్న లబ్ధిదారులు



పింఛను కోసం తప్పని తిప్పలు

చంద్రబాబు వల్లే కష్టాలు..



మాకు ఎలాంటి కష్టం లేకుండా వలంటీర్లు తెల్లవారుజామున ఇంటి వద్దకే పింఛను డబ్బులు ఇచ్చేవాళ్లు. ఐదేళ్లు ఎటువంటి ఇబ్బందులు లేవు. చంద్రబాబునాయుడు వలంటీర్లపై కక్షగట్టి వారిని తొలగించేలా చేశాడు. రెండు నెలల నుంచి మేము పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతాం.

– అంకయ్య, ఉచ్చూరివారిపాళెం, కోట మండలం

ఇంత ఎండలో బ్యాంక్‌కు ఎలా వెళ్లేది



నేను మంచం మీద నుంచి పైకి లేవలేను. వలంటీర్ ఉన్నప్పుడు ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటికి వచ్చి పింఛను ఇచ్చేవాడు. చంద్రబాబు పుణ్యమా అని ఈ సారి బ్యాంకులో వేశారు. ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే కష్టంగా ఉంది. బ్యాంకుకు వెళ్లి పింఛను తెచ్చుకోవాలంటే నాలాంటి వృద్ధులకు ఇబ్బందే.

– గద్దం వెంకటకృష్ణారెడ్డి, డక్కిలి

చిల్లకూరు/వాకాడు/కోట : వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఈ నెల కూడా పింఛను కష్టాలు తప్పలేదు. ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే వచ్చి నిద్ర లేపి పింఛను చేతిలో పెట్టే వలంటీర్లపై అక్కసు పెంచుకున్న చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వారిని విధులకు దూరం చేశారు. గత నెలలో సచివాలయాల చుట్టూ తిరిగి పింఛను తీసుకున్నారు. ఈ నెల నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో బ్యాంకుల వద్దకు పరుగులు తీయాల్సి వచ్చింది. చిల్లకూరు మండలంలో 7,347 మంది లబ్ధిదారులు ఉండగా 1,574 మందికి సిబ్బంది ఇంటి వద్దే అందజేశారు. మిగిలిన 5,773 మందికి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. వారు చిల్లకూరు, చింతవరంలోని ఏపీజీబీ, ఎస్‌బీఐ, కెనరా బ్యాంకుల వద్ద గురువారం ఉదయం నుంచే క్యూలో నిల్చున్నారు. కూర్చునేందుకు బెంచీలు, కుర్చీలు లేకపోవడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొంతమంది బ్యాంకులో నేలపై కూర్చుండి పోయారు. వాకాడు మండలంలో మొత్తం 5,353 మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిలో 933 మందికి సచివాలయ సిబ్బంది ఇంటి వద్ద పింఛను అందజేశారు. 4,420 మందికి వాకాడు, బాలిరెడ్డిపాలెంలోని యూనియన్ బ్యాంకు, వాకాడు, మల్లం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, కోట సిండికేట్ బ్యాంకు, విద్యానగర్‌లోని స్టేట్ బ్యాంకులో నగదు జమ చేశారు. కోట మండలంలో 7,179 మంది లబ్ధిదారులు ఉన్నారు. 1,559 మందికి సచివాలయ సిబ్బంది ఇంటి వద్ద పింఛను నగదు అందజేశారు. మిగిలిన 5620 మందికి బ్యాంకు ఖాతాలో జమ చేశారు. గతంలో చంద్రబాబు హయాంలో పింఛను కోసం గ్రామ పంచాయతీ కార్యాలయాలు, చావిడిల వద్ద పడిగాపులు పడిన రోజులను గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబూ మేము ఏం పాపం చేశాం



మాకు శ్రమ లేకుండా వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్లు ఇచ్చేవారు. ఇప్పుడు బ్యాంక్ అకౌంటులో వేశామని చెప్పారు. అన్ని బ్యాంకులూ తిరిగినా ఎక్కడా పడలేదని చెబుతున్నారు. అయ్యా చంద్రబాబూ మేము ఏమి చేశామని నీ దుర్మార్గపు ఆలోచనతో మమ్మల్ని కష్ట పెడుతున్నావ్. నీవు బాగుపడవు. మా ఉసురు తగులుతుంది.

– ఇన్నమాల కోటమ్మ, ఇన్నమాల మంగమ్మ, గొల్లపాళెం, వాకాడు

మా గోడు తగలకుండా పోదు



నా వయసు 85 ఏళ్లు. మనిషి తోడు ఉంటేనే బయటకు రాగలను. ఐదేళ్లు ఇంటి వద్దనే పింఛను తీసుకున్నాను. ఇప్పుడు చంద్రబాబు పుణ్యమా అని పాత రోజుల్లోలాగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాము. ఇంతకీ మా పింఛను నగదు ఎక్కడ జమ అయ్యిందో తెలియడంలేదు. వాకాడు యూనియన్ బ్యాంక్‌లో పడలేదన్నారు.

– మొద్దు రత్నమ్మ, గొల్లపాళెం, వాకాడు

చంద్రబాబు వల్లే కష్టాలు..



మాకు ఎలాంటి కష్టం లేకుండా వలంటీర్లు తెల్లవారుజామున ఇంటి వద్దకే పింఛను డబ్బులు ఇచ్చేవాళ్లు. ఐదేళ్లు ఎటువంటి ఇబ్బందులు లేవు. చంద్రబాబునాయుడు వలంటీర్లపై కక్షగట్టి వారిని తొలగించేలా చేశాడు. రెండు నెలల నుంచి మేము పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతాం.

– అంకయ్య, ఉచ్చూరివారిపాళెం, కోట మండలం

ఏ బ్యాంకుకు వెళ్లాలో తెలియడం లేదు



ఐదేళ్లపాటు వలంటీర్ ఇంటి వద్దకు వచ్చి పింఛను ఇచ్చేవారు. చంద్రబాబు వల్ల మళ్లీ ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత నెల పింఛను కోసం సచివాలయానికి వెళ్లాను. ఈ నెల బ్యాంకులో జమచేశారని చెప్పడంతో స్టేట్ బ్యాంకు వద్దకు వచ్చాను. ఇక్కడ కాదు ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లమని చెప్పారు. అది ఎక్కడుందో, ఏమో తెలియడం లేదు.

– గద్దం రమణమ్మ, జనార్ధన్‌రెడ్డి కాలనీ, గూడూరు

మండుటెండలో ఇబ్బంది పడ్డాను



పింఛన్ కోసం మండుటెండలో ఆటోలో బ్యాంకు వద్దకు వచ్చాను. క్యూలో నిలబడలేక బయట కూర్చున్నాను. ఐదేళ్లపాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దే ఇచ్చారు. రెండు నెలలుగా అవస్థలు తప్పడం లేదు. మా ఊరి నుంచి ఆటోలో రాను, పోను ఖర్చు, భోజనానికి రూ.500 వరకు ఖర్చవుతున్నాయి.

– జడల కృష్ణయ్య, పాలిచెర్ల రాజుపాళెం, గూడూరు

మనసున్న నాయకుడు జగన్



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- పేదల సంక్షేమానికి పెద్ద పీట
- చంద్రబాబును నమ్మితే నట్టేట ముంచుతాడు
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- రూరల్ గ్రామాల్లో విస్తృత ప్రచారం

వెంకటగిరి రూరల్ : పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్న మనసున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం పాళెంకోట, సోమసానిగుంట, జంగాలపల్లి, పాపమాంబపురం పంచాయతీల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ గడిచిన 58 నెలల్లో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న సుపరిపాలన అందించినట్లు తెలిపారు. కరోనా విపత్తు కాలంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బంది పెట్టినా సంక్షేమ పథకాలను ఆపలేదన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకు ప్రజలకు మేలు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలను మో సం చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు.

చంద్రబాబు వల్లే అవ్వాతాతలకు పింఛను కష్టాలు

చంద్రబాబు వల్లే అవ్వాతాతలకు రెండు నెలలుగా పింఛను కష్టాలు వచ్చాయన్నారు. వలంటీర్లు ఇంటి వద్ద పింఛను ఇవ్వకుండా అడ్డుకున్నారని దుయ్యబట్టారు. అవ్వాతాతలు మండుటెండలో పింఛను కోసం ఆఫీసులు, బ్యాంకుల వద్దకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాలని,



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

తద్వారా అన్ని కష్టాలు తీరుతాయని వివరించారు. రాజా కుటుంబ సభ్యుడు సర్వజ్ఞకుమార యాచేంద్ర, కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ ఆశయ సాధన దిశగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకుడు మస్తాన్‌యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి, పార్టీ రూరల్ అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, నేతలు సదారెడ్డి, సర్పంచ్ వేణురెడ్డి, లక్ష్మి, ప్రమీల, పంజాం ధనుంజయ, పీఏసీఎస్ అధ్యక్షుడు భాస్కర్, వెంకటరత్నంరాజు, సిద్ధవరం కుమార్, తిరుమల, వెంకటేశ్వర్లు, నాగయ్య, మనోహర్ పాల్గొన్నారు.

నేడు నేదురుమల్లి బాలాయపల్లిలో ప్రచారం

బాలాయపల్లి(సైదాపురం) : వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు బాలాయపల్లి మండలంలోని కొనంగుంట, చిలమనూరు, సంగవరం, కోటంబేడు, మల్లెమాల, భైరవరం, పెరిమిడి గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి తెలిపారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

వెంకటగిరి రూరల్/కోట: వెంకటగిరిలోని ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల), కోటలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాళ్లు విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మీశోభాన్విత తెలిపారు. 3, 4, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను లాటరీ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే కోట పాఠశాలను 9441937594లో సంప్రదించాలన్నారు.

జగనన్న సైనికులుగా పనిచేయండి



రాజీనామా చేసిన వలంటీర్లతో మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : సీఎం జగన్ మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశాన్ని నిరుద్యోగ యువతకు కల్పించారని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయనను గురువారం గూడూరులో రాజీనామా చేసిన వలంటీర్లు కలిశారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ ప్రజలకు సంతృప్తిని ఇవ్వడంతోపాటు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిందన్నారు. ప్రతిపక్ష నేతల ఆరోపణల వల్ల మనస్తాపం చెంది రాజీనామా చేయడం గొప్ప విషయమన్నారు. జగనన్న సైనికులుగా పార్టీ విజయం కోసం పనిచేయాలని కోరారు. పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, చేవూరు విజయమోహన్‌రెడ్డి, నాసిన నాగులు, మండ్ల రాజేష్, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటి బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి



29వ వార్డులో ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : గూడూరు ప్రజలకు సేవ చేసేందుకు మీ ఇంటి బిడ్డగా మేరిగ మురళీధర్ మీ ముందుకు వచ్చారని, ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన గురువారం 29వ వార్డులో ప్రచారం చేశారు. సీఎం జగనన్న అమలుచేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధికలిగిందన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యేగా తన తండ్రి మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాసిన నాగులు, మాజీ కౌన్సిలర్ బాలిబోయిన రమేష్, మండ్ల సురేష్‌బాబు, రాఘవరెడ్డి, జహీర్, ఆల్తాఫ్, బాబు, శ్రీధర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ సుప్రియ, సుభాన్, మండి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 7.216 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 7.216 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 220 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల్లో పీవోల పాత్ర కీలకం

సైదాపురం (వెంకటగిరి): ఎన్నికల నిర్వహణలో పీవోలు, ఏపీవోల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన గురువారం వెంకటగిరిలోని విశ్వోదయ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న శిక్షణను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఎన్నికలను కొత్తగా చూడాలన్నారు. ఈవీఎంల వాడకంపై అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశిత పత్రాల్లో వివరాలు నమోదు చేయాలన్నారు. పోలింగ్ రోజు ప్రతి 2 గంటలకు రిపోర్టును సకాలంలో అందేలా సెక్టార్ అధికారులకు సహకరించాలని సూచించారు. ఉదయం 7 గంటలకల్లా పోలింగ్ కేంద్రాలు ప్రారంభించాలన్నారు. పీవో డైరీ, పీవో రిపోర్టు ఇతర పత్రాలను



ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అనంతరం వెంకటగిరిలో ఈవీఎంలు భద్రపరిచే ఇంటీరియం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ఆయన వెంట జేసీ, వెంకటగిరి రిటర్నింగ్ అధికారి ధ్యానచంద్ర, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును మైనార్టీలు నమ్మరు

గూడూరు రూరల్ : చంద్రబాబు చెప్పే అబద్ధాలను మైనార్టీలు నమ్మరని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు తెలిపారు. ఆయన గురువారం సనత్‌నగర్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి ముస్లిం మైనార్టీలను అక్కున చేర్చుకుని రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహిద్దీన్ మాట్లాడుతూ టీడీపీ పాలనలో ముస్లింలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ముస్లిం యువకులపై దేశద్రోహం కేసులు పెట్టించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. దివంగత మహానేత వైఎస్సార్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ అమలు



మాట్లాడుతున్న బొమ్మిడి శ్రీనివాసులు, మగ్దూం మొహిద్దీన్

చేశారని, ఇప్పుడు ఆయన తనయుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీకి మరోసారి ఓటు వేసి జగనన్నను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జహీర్, ఆల్తాఫ్, సంధాని, జలీల్, బాబు, యస్థాని, గౌస్‌బాషా, రఫీ, షబ్బీర్ పాల్గొన్నారు.

ఓటుతోనే ఐదేళ్ల భవిష్యత్తు

గూడూరు రూరల్ : మీరు వేసే ఓటుతోనే రాష్ట్ర ప్రజల ఐదేళ్ల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తెలిపారు. ఆమె గురువారం గూడూరు పట్టణంలోని 15, 16, 17వ వార్డుల్లో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు చంద్రబాబు పరిపాలన, 2019 నుంచి 2014 వరకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనను పరిశీలించి మంచి ఎవరు చేశారో గుర్తించాలన్నారు. మీకు మంచి జరిగి ఉంటేనే ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కృష్ణప్రసాద్‌రెడ్డి, షంషీర్, తాళ్లూరు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, గూడూరు శ్రీనివాసులురెడ్డి, వార్డు ఇన్‌చార్జులు రూపేష్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, పడియాల శ్రీహరి, అజీజ్‌ఖాన్, అశోక్‌రెడ్డి, మురళీ, కుమార్, రఫీ, ముని, సాయి, కోదండరామయ్య, ప్రశాంత్, దయాకర్, సుజన తదితరులు పాల్గొన్నారు.



గూడూరురూరల్ : తూర్పువీధిలో ప్రచారం చేస్తున్న పొనకా దేవసేనమ్మ

బాబు మేనిఫెస్టోను జనం నమ్మడం లేదు

– నేదురుమల్లి రాజ్యలక్ష్మి

సైదాపురం: చంద్రబాబు మేనిఫెస్టోను జనం నమ్మడం లేదని, అందుకే బీజేపీ కూడా మేనిఫెస్టోకు దూరంగా ఉందని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. ఆమె గురువారం సైదాపురం మండలంలోని వేములచేడు, పాలూరు, పాతాళపల్లి, నల్లబొట్లపల్లి, అనంతమడుగు, వెంకటగిరిలో ప్రచారం చేశారు. ఆమెకు సర్పంచ్ చెమిర్తి జనార్దన్‌రాజు, నేతలు వెంకట్రాజు, పెంచలనరసింహ, కోటి, నరసరాజు, పాలూరుకు చెందిన నేతలు చెమిర్తి శ్రీనివాసులురాజు, యోగిరాజు, రామచంద్రరాజు, వెంకటరమణరాజు, ఎంపీటీసీ ఈశ్వరరాజు, అనంతమడుగులో శివకుమార్, సుధాకర్ ఘన స్వాగతం పలికారు. అనారోగ్యంతో బాధపడుతున్న కొండూరు వెంకట్రాజును పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమన్వయకర్తగా చేసిన అభివృద్ధి పనులను వివరించారు. మండల కన్వీనర్ రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులురాజు, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, రామ్‌గోపాల్‌రెడ్డి, మాలకొండారెడ్డి, అబ్బిరాజు, మస్తానయ్య, శంకర్‌రాజు, వెంకటరమణరాజు, కృష్ణమరాజు, కేశవులురాజు, నాగమ్మ, వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులునాయుడు, రాజా, రవి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

వెంకటగిరిలోని 12వ వార్డులో ఇటీవల వరికుంట కృష్ణయ్య కుమారుడు ప్రసాద్, 15వ వార్డులో జడపల్లి లోకేష్‌గౌడ్, మాడా వెంకటసుబ్బయ్య, పుత్తా సుబ్బరాయుడు, 13వ వార్డులోనిం వనం వెంకటరమణయ్య ఇటీవల మృతిచెందాడు. నేదురుమల్లి రాజ్యలక్ష్మి వారి ఇంటి వద్దకు చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పుత్తా గోపి, బత్తినపట్ల రాజారెడ్డి, కలవలపూడి పెంచలయ్యను పరామర్శించారు.

కలువాయిలో..

కలువాయి: స్థానిక జెడ్పీటీసీ అనీల్‌కుమార్ రెడ్డి గురువారం నాయీబ్రాహ్మణ కాలనీలో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు.

పేదల ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం

బాలాయపల్లి(సైదాపురం): పేదల ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందామని మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి కోరారు. వారు గురువారం జయంపు గ్రామంలో ప్రచారం చేశారు. సర్పంచ్ దట్టం సిద్ధయ్య, నాయకులు నరేంద్ర, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేములచేడులో ప్రచారం చేస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి



రాజ్యలక్ష్మికి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహూకరిస్తున్న పాలూరు రాజుపాళెం నేతలు



జయంపులో ప్రచారం చేస్తున్న మధుసూదన్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి

ఘనంగా పేర్నాటి జన్మదిన వేడుకలు



పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మేరిగ మురళీధర్

కోట: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం అల్లంపాడులో ఘనంగా జరుపుకున్నారు. గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని పేర్నాటికి శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేక్‌ను శ్యాంప్రసాద్‌రెడ్డి కట్ చేశారు. మేరిగ మురళీధర్, శ్యాంప్రసాద్‌రెడ్డిని అభిమానులు గజమాలతో సత్కరించారు. మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 300 మంది యువకులు రక్తదానం చేశారు. నోవా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. దువ్వూరు రమణారెడ్డి, మండల కన్వీనర్ సంపత్ కుమార్‌రెడ్డి, కోదండరామిరెడ్డి, ప్రసాద్‌గౌడ్, రాధాక్రిష్ణారెడ్డి, సాయిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, గురుస్వామి, ప్రసాద్, ఈశ్వరరెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేయండి

గూడూరు రూరల్ : పేదలకు మంచి చేసిన ప్రభుత్వానికి మరోసారి ఓటు వేయాలని జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి కోరారు. ఆయన గురువారం గూడూరు మున్సిపాలిటీలోని నెల్లటూరు సమీపంలో చెరువు కట్టపై ఉన్న గిరిజన కాలనీలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పులి చరణ్, రాజశేఖర్, సతీష్, శీనయ్య, శివ పాల్గొన్నారు.



గిరిజన కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కరపత్రాలను అందజేస్తున్న మహేంద్రరెడ్డి

క్లుప్తంగా

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

పెళ్లకూరు: వేసవితాపంతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ పాలకులకు స్థానిక ఇన్‌చార్జ్ ఎంపీడీవో అన్నపూర్ణరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుమూల ప్రాంతాలైన మోదుగులపాళెం, కిష్టప్పకండ్రిగ, నందిమాల, యర్రగుంట, యడపూడి, జంగాలపల్లి గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. తాగునీటని సమస్యను పరిష్కరించే దిశగా పంచాయతీ పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చెరువులు, గుంతలు, కాలువల్లో మూగజీవాలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. చేపలు పట్టుకొనేవాళ్లు చెరువుల్లోని నీటిని వృథా కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి



విద్యార్థినికి నగదు అందజేస్తున్న బలిజ మహిళా సంక్షేమ సంఘం ప్రతినిధులు

గూడూరు రూరల్ : పదో తరగతిలో 532 మార్కులు సాధించిన స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సంధ్యకు బలిజ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు రూ.7 వేలు నగదు బహుమతి అందజేశారు. సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కందికట్ల రాజేశ్వరి విద్యార్థినికి నగదు అందజేసి అభినందించారు. సంఘం కన్వీనర్ సారంగం సులక్ష్మి మాట్లాడుతూ తల్లిని కోల్పోయిన విద్యార్థిని సంధ్య ఉన్నత చదువుకు తమ సంఘంతోపాటు సునీతా సేవా సంస్థతో కలిసి చేయూత ఇస్తామన్నారు. పద్మావతి, సువర్ణ, రాధిక, అరుణకుమారి, ఉషా, రాజా శిల్ప, సాయి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారం

ఓజిలి: మండలంలోని కొత్తచెరువు, ముమ్మాయపాళెం, మాచవరం, తిరుమలపూడి గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ప్రచారం నిర్వహించి తనకు ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు. అయితే టీడీపీ ప్రచారానికి అంతగా స్పందన లేకపోవడంతో స్థానిక పార్టీ నాయకులు కాసేపు తిరిగి ఇంటికెళ్లిపోయారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి



వృద్ధుడి మృతదేహాన్ని పరిశీలించిన హెడ్‌కానిస్టేబుల్ నరసింహులు

నాయుడుపేటటౌన్ : ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు, మేనకూరు గ్రామానికి చెందిన బత్తిన పెంచలయ్య (63) కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈక్రమంలో బుధవారం ఇంటి సమీపంలో ఉన్న పొలాల వద్దకు వెళ్లి అక్కడ గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నించాడు. గమనించిన స్థానికులు పెంచలయ్యను నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య బేబమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం హెడ్‌కానిస్టేబుల్ నరసింహులు కేసు నమోదు చేశారు. నెల్లూరుకు వెళ్లి అక్కడి ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం జరిపి కుటుంబ సభ్యులకు అప్ప గించినట్లు పోలీసులు తెలిపారు.

ముత్యాలమ్మకు నెల పొంగళ్లు



పొంగళ్లు తీసుకువస్తున్న మహిళలు

చిల్లకూరు : తూర్పుకనుపూరులో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో గత నెల 2న అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో గురువారం నెల పొంగళ్లు పెట్టారు. తూర్పుకనుపూరు పంచాయతీలోని తూర్పుకనుపూరు, ఈదులవారిపాళెం, పోసినవారిపాళెం, రావులవారిపాళెం, కొమరావారిపాళెం గ్రామాలకు చెందిన మహిళలు పోలేరమ్మ గుడి వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పొంగళ్లు పెట్టారు. ఈవో నవీన్‌కుమార్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ, కమిటీ సభ్యులు దువ్వూరు చంద్రశేఖరరెడ్డి, సాయి క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబుకు మా ఉసురు తగులుతుంది



డీవీ సత్రం: కెనరా బ్యాంకులో ఆధార్, పాస్‌బుక్‌లు చేతపట్టుకుని నిరీక్షిస్తున్న పింఛన్‌దారులు



బ్యాంకుల వద్ద ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు

- అయోమయంలో పింఛన్‌దారులు
- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు
- టీడీపీ నిర్వాకంతో వృద్ధులకు అగచాట్లు

దొరవారిసత్రం : గత ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి తలుపుతట్టి పింఛన్‌దారులకు నగదు ఇచ్చేవారు. టీడీపీ ఫిర్యాదు చేయడంతో సీన్ మారిపోయింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం గత నెల సచివాలయాల్లో పింఛన్లు పంపిణీ చేసింది. దీంతో అక్కడికి వెళ్లి నిరీక్షించి తీసుకోవడానికి ఫించనుదారులు ఇబ్బందులు పడ్డారు. అయితే అక్కడ కూడా ఇవ్వకూడదంటూ టీడీపీ మళ్లీ ఫిర్యాదులు చేయడంతో ఈ సారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అయితే ఏ బ్యాంకులో పింఛన్ జమ అయ్యిందో తెలియక వృద్ధులు, దివ్యాంగులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ తంతు గురువారం కూడా డీవీ సత్రంలోని కెనరా బ్యాంకు, పూలతోట గ్రామంలోని ఆంధ్రప్రగతి బ్యాంకులో చోటు చేసుకుంది. పింఛన్ నగదు కోసం వృద్ధులు, దివ్యాంగులు అద్దెకు ఆటోలు తీసుకుని బ్యాంకుల వద్దకు చేరుకుని పడిగాపులు కాశారు. తీరా ఈ బ్యాంకులో నగదు జమ కాలేదు. మీ ఆధార్ కార్డు ఏ బ్యాంకు ఖాతాకు లింక్ అయ్యిందో, అక్కడికి వెళ్లాలని బ్యాంకు అధికారులు సూచించారు. పలువురు వృద్ధులు, దివ్యాంగులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. అధికారుల లెక్కల ప్రకారం 3,088 మంది పింఛన్ లబ్ధిదారులకు చెందిన బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. 1,048 మంది పింఛన్ నగదు ఎక్కడకి చేరందనే విషయం అధికారులకు అంతుపట్టడం లేదు. దీంతో వందల మంది పింఛన్‌దారులు పింఛన్ అందక నానాతిప్పలు పడుతున్నారు. మరి కొంతమందికి బ్యాంకుల్లో నగదు జమ చేసినప్పటికీ ఏ బ్యాంకు అనే విషయం తెలియక పలు ఇబ్బందులు పడుతున్నారు. చంద్రబాబు మళ్లీ గెలిస్తే ఇలాంటి రాక్షసపాలన వస్తుందని వృద్ధులందరూ వాపోయారు. పింఛన్లు ఇంటి వద్దే ఇస్తేనే మనసొప్పని చంద్రబాబు ఎన్నికల కమిషన్ ద్వారా అడ్డుకున్నాడు. ఇలాంటి రాక్షసుడు వృద్ధులకు రూ.4వేలు పింఛన్ ఇస్తానంటే ఎలా నమ్మాలంటూ వారు ప్రశ్నించారు. చంద్రబాబు రాక్షస పాలనకు మచ్చుతునక అంటూ వాపోయారు.

పింఛనుదారులకు అవస్థలు

సూళ్లూరుపేట రూరల్ : చంద్రబాబు కుట్ర వల్ల పింఛన్లు వలంటీర్లు పంపిణీ చేయకూడదంటూ ఈసీకి ఫిర్యాదు చేయడంతో పింఛనుదారులు పడుతున్న బాధలు అంతాఇంతా కాదు. బ్యాంకులో కొంత మందికి పింఛన్ సొమ్ము జమ చేసినట్లు తెలపడంతో ఉదయం నుంచి లబ్ధిదారులు బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు. ఉదయం పది గంటలకు బ్యాంకులు తెరిచారు. అయితే కొందరి బ్యాంకు ఖాతాలు బ్లాక్ అయ్యాయని, పింఛన్ సొమ్ము కావాలంటే మళ్లీ ఈకేవైసీ ఫారం, ఫోటోలు, ఆధార్ జిరాక్స్, బ్యాంకుపాస్ బుక్ అందజేస్తే సోమవారం పింఛన్ అందజేస్తామని బ్యాంక్ అధికారులు పంపిచేస్తున్నారు. ఎక్కువగా సూళ్లూరుపేటలోని అన్ని బ్యాంకుల ఖాతాలు సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాలకు చెందినవారు ఖాతాదారులుగా ఉన్నారు. ఏ మారుమూల గ్రామస్తులైనా బ్యాంకు కోసం సూళ్లూరుపేటకే రావాలి. పింఛన్ సొమ్ముకు బయలుదేరిన లబ్ధిదారులు ఉదయం 8గంటల నుంచి ఆటోలు, బస్సులు పట్టుకుని, చార్జీలకు ఖర్చు పెట్టుకుని బ్యాంకులకు చేరుకున్నారు. ఐదేళ్లుగా ఇంటి వద్దనే పింఛను అందుకునేవాళ్లు, ఈ రెండు నెలలుగా నానా అగచాట్లు పడుతున్నారు.

బాబుకు మా ఉసురు తగులుతుంది



ఇంటి వద్దకే పింఛన్ నగదు అందేది. ఇప్పుడు చంద్రబాబునాయుడు చేసిన రాజకీయం వలన పింఛన్ నగదు నేరుగా అందకుండా చేశాడు. మా ఉసురు బాబుకి తగలకుండాపోదు. పింఛన్ నగదు కోసం మండుటెండలో నానా ఇబ్బందులు పడి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న సూళ్లూరుపేటలోని బ్యాంకుకు బస్సులో వెళ్లాల్సివచ్చింది. అక్కడ గంటల తరబడి వేచి ఉండి నగదు పింఛన్ నగదు తీసుకునేలోపు ప్రాణాలు పోయేపరిస్థితి ఏర్పడింది.

– కుదిరి సుబ్బమ్మ, వితంతువు, మీజూరు

మళ్లీ వలంటీర్లు ఎప్పుడొస్తారో..



ఒకటోతేదీ వస్తేనే వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ నగదు ఇచ్చేవారు. ప్రతి నెలా వృద్ధాప్య పింఛన్ కింద రూ.3వేలు నగదు అందేది. ఇప్పుడు వలంటీర్లను చంద్రబాబు అడ్డుకున్నారు. దీంతో బ్యాంకులో పింఛన్ నగదు తీసుకోవడానికి పలు ఇబ్బందులు పడాల్సివచ్చింది. దీంతోనే నెలకి సరిపడా సరుకులు తెచ్చుకుంటాం. మళ్లీ వలంటీర్లు ఎప్పుడొస్తారో.. మాకీ కష్టాలు ఎప్పుడు పోతాయో!

– మింటా రాధమ్మ, దొరవారిసత్రం

చంద్రబాబు వల్లే ఈ అవస్థలు



నాకు రావాల్సిన పింఛన్ సొమ్ము వద్ద ఉదయం నుంచి బ్యాంకు వద్ద పడిగాపులు కాస్తున్నా. ఈ ఐదేళ్ల నుంచి వలంటీర్లు ఇంటివద్దకు తెచ్చిచ్చేవారు. కానీ చంద్రబాబు మాపై పగ సాధిస్తున్నాడు. ఆయన హయాంలో మాదిరిగానే మళ్లీ బ్యాంకుల వద్ద పడిగాలు కాయాల్సి వస్తోంది. ఒకటో తేదీన ఇంటి వద్దనే పింఛన్ అందించే వలంటీర్లను అడ్డుకున్న చంద్రబాబును ఈ సారి ఎన్నికల్లో ఓడిస్తాం. –పోలమ్మ, కోటపోలూరు, సూళ్లూరుపేట మండలం

ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డాను



రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉంటే చంద్రబాబుకు నచ్చదు. వృద్ధులు, దివ్యాంగులపైనే కక్ష సాధిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా వలంటీర్ల ఇచ్చే పింఛన్‌ను కూడా అడ్డుకుని మాకు తీరని ద్రోహం చేశారు. మేము పింఛన్ కోసం పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఖర్చులు పెట్టుకుని, పడిగాపులు కాసి, చీవాట్లు తినాల్సి వస్తోంది. చంద్రబాబుకు మాలాంటి వాళ్ల ఉసురు తప్పకుండా తగులుతుంది.

– సుబ్బమ్మ, పాముల మిట్ట, తడ మండలం

పది సార్లు జిరాక్స్‌లు కోసం తిప్పించారు



ఇంటికి వచ్చి వలంటీర్ల ద్వారా పింఛన్ అందించడం వల్ల మాలాంటి వారు సంతోషంగా ఉండేవాళ్లం. కానీఈ చంద్రబాబు నాయుడు వలంటీర్ల సేవలను అడ్డుకోవడంతో రెండు నెలలుగా పింఛన్ తీసుకోవడానికి అవస్థలు పడుతున్నాం. బ్యాంకుల చుట్టూ తిరిగినా సొమ్ము చేతికందలేదు. మమ్మల్ని ఇన్ని ఇబ్బందులు పెడుతున్న చంద్రబాబుకు ఎవరైనా ఎందుకు ఓటేస్తారు.

–నారాయణ, తల్లంపాడు, డీవీ సత్రం మండలం

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల)లో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. 3, 4, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను లాటరీ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 3వ తరగతి ఎస్టీ 31, ఎస్సీ 5, బీసీలకు 2, ఓసీ 1, ఏఈక్యూ 1, మొత్తం 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. 4వ తరగతిలో 26, 5వ తరగతిలో 28 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కోట : స్థానిక ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లను లాటరీ పద్ధతిలో భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీశోభాన్విత తెలిపారు. 3వ తరగతిలో 31 సీట్లు, 4 నుంచి 9వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ 93 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ నెల 20వ తేదీలోపు పాఠశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9441937594లో సంప్రదించాలన్నారు.

ఎన్నికల్లో పీవోల పాత్ర కీలకం



ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

సైదాపురం (వెంకటగిరి): ఎన్నికల నిర్వహణలో పీవోలు, ఏపీవోల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన గురువారం వెంకటగిరిలోని విశ్వోదయ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న శిక్షణను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఎన్నికలను కొత్తగా చూడాలన్నారు. ఈవీఎంల వాడకంపై అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశిత పత్రాల్లో వివరాలు నమోదు చేయాలన్నారు. పోలింగ్ రోజు ప్రతి 2 గంటలకు రిపోర్టును సకాలంలో అందేలా సెక్టార్ అధికారులకు సహకరించాలని సూచించారు. ఉదయం 7 గంటలకల్లా పోలింగ్ కేంద్రాలు ప్రారంభించాలన్నారు. పీవో డైరీ, పీవో రిపోర్టు ఇతర పత్రాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అనంతరం వెంకటగిరిలో ఈవీఎంలు భద్రపరిచే ఇంటీరియం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ఆయన వెంట జేసీ, వెంకటగిరి రిటర్నింగ్ అధికారి ధ్యానచంద్ర, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

ఓటుతోనే ఐదేళ్ల భవిష్యత్తు



తూర్పువీధిలో ప్రచారం చేస్తున్న పానకా దేవసేనమ్మ

గూడూరు రూరల్ : మీరు వేసే ఓటుతోనే రాష్ట్ర ప్రజల ఐదేళ్ల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పానకా దేవసేనమ్మ తెలిపారు. ఆమె గురువారం గూడూరు పట్టణంలోని 15, 16, 17వ వార్డుల్లో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు చంద్రబాబు పరిపాలన, 2019 నుంచి 2014 వరకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనను పరిశీలించి మంచి ఎవరు చేశారో గుర్తించాలన్నారు. మీకు మంచి జరిగి ఉంటేనే ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కృష్ణప్రసాద్‌రెడ్డి, షంషీర్, తాళ్లూరు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, గూడూరు శ్రీనివాసులురెడ్డి, వార్డు ఇన్‌చార్జులు రూపేష్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, పడియాల శ్రీహరి, అజీజ్‌ఖాన్, అశోక్‌రెడ్డి, మురళీ, కుమార్, రఫీ, ముని, సాయి, కోదండరామయ్య, ప్రశాంత్, దయాకర్, సుజన తదితరులు పాల్గొన్నారు.

రిఫ్రిజిరేటర్ వితరణ

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని తిమ్మాజికండ్రిగ సమీపంలో ఉన్న అభయ అనుగ్రహ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కేజెఎన్ ఇన్‌ఫ్రాటెక్ అధినేత కోడూరు మురళి రెడ్డి రిఫ్రిజిరేటర్ కానుకగా అందించారు. పండ్లూరు వద్ద గ్రామం సర్పంచ్ సిద్ధపరెడ్డి రాజేశ్వరమ్మతో పాటు ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందించారు.



సంజీవయ్య గెలుపుకోసం సమష్టిగా పోరాడుదాం



డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: సూళ్లూరుపేట అసెంబ్లీ స్థానానికి ముచ్చటగా మూడోసారి పోటీలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను ముచ్చటగా మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. చిల్లకూరులోని పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్య, ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి తాళ్వాయిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం మొదలు పెడుతున్నట్లు పేర్కొన్నారు. అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సోషల్‌మీడియా కన్వీనర్లు, మాజీ వలంటీర్లు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

కండలేరులో 7.216 టీఎంసీల నిల్వ

రాపూరు : కండలేరు జలాశయంలో గురువారం నాటికి 7.216 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 220 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు ఈఈ పేర్కొన్నారు.

జననేతకు మళ్లీ పట్టం కడదాం



నాయుడుపేట : ప్రచారం వాహనంపై నుంచి నమస్కరిస్తున్న ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే కిలివేటి

ఓటరూ... కాస్త ఆలోచించు! | వ్యవసాయం దండగ అంటూ, విత్తనాలు, ఎరువుల కోసం రైతులను క్యూలో నిల్చోబెట్టిన చంద్రబాబు.. రైతుకు పెట్టుబడి సాయం ఇస్తానంటే ఎవరైనా నమ్ముతారా..?

- దుష్ట కూటమి అక్రమాలకు చరమగీతం
- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, కిలివేటి సంజీవయ్య
- నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం
- అడుగడుగునా అపూర్వ స్వాగతం

నాయుడుపేటటౌన్: జననేత వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు ప్రజలు సన్నద్ధంగా ఉన్నారని, వైఎస్సార్‌సీపీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దిల గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అన్నారు. మండల పరిధిలోని పండ్లూరు, కల్లిపేడు, కాపులూరు, కూచివాడ, చిలమత్తూరు, కూచివాడపాళెం, వేముగుంటపాళెం, అన్నమేడు, మర్లపల్లి పంచాయతీలలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు కూడ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచార రథంపై తిరుగుతు విస్తృతంగా ప్రచారం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మంచి చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు అదరించాలన్నారు. ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తులకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

గ్రామాల్లో బ్రహ్మరథం పట్టిన జనం

గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కిలివేటి సంజీవయ్య, మద్దిల గురుమూర్తికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండుటెండలో సైతం అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. శాలువాలు కప్పి గజామాలలు వేస్తూ, కర్పూర హారతులతో స్వాగతించారు. ప్రచార రథం వెంట యువత కేరింతలు కొడుతూ తీన్ మార్ బ్యాండు మేళాలతో సందడి చేశారు. యువత మోటార్ బైక్‌లలో పార్టీ జెండాలను పట్టుకుని ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మీ, వైస్ ఎంపీపీ అత్తికాయల కృష్ణవేణి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఒట్టురు రాధ, రత్నశ్రీ, జేసీఎస్ కన్వీనర్ ఒట్టురు కిషోర్ యాదవ్, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవ రెడ్డి, టీఎంఆర్, కేజేఎస్ సంస్థల అధినేతలు తంబిరెడ్డి మోహన్ రెడ్డి, కోడూరు మురళి రెడ్డి, సిద్ధపరెడ్డి రాజేశ్వరమ్మ, ప్రతాప్ రెడ్డి, దేవారెడ్డి విజయులు రెడ్డి, జలదంకి విజయులు రెడ్డి, వేనాటి సుధాకర్ రెడ్డి, చిలమత్తూరు కరుణాకర్ రెడ్డి, అత్తికాయల శ్రీనివాసులు, పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పల్లం చిట్టిబాబు, సి.రఘురామిరెడ్డి కాపులూరు రవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, సచివాలయ కన్వీనర్, గృహసారథులు పాల్గొన్నారు.

పట్టణంలో ముమ్మరంగా ప్రచారం

పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన కటకం దీపిక సారథ్యంలోలో నాయకులు కటకం జయరామయ్య, షేక్ షబ్బీర్, పేర్నాటి రాహుల్ గురువారం సాయంత్రం విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, అన్నమేటి చంద్రా రెడ్డి, పేట చంద్రారెడ్డి, బాలకృష్ణ రెడ్డి, నార్నేపాటి శివప్రసాద్ శర్మ తదితర నాయకులతో కలసి 18 వార్డు పరిధిలోని పల ప్రాంతాల్లో ఓటర్లను కలిసి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. పట్టణంలో పలు వార్డులలో నాయకులు ఆయా వార్డులలోని కౌన్సిలర్‌లతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు.

జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి

దొరవారిసత్రం : రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, ప్రతి వర్గం ప్రజలకు మేలు చేకూరాలన్నా జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి అన్నారు. తనియాలి, బూదూరు, ఉచ్చూరు, తుంగమడుగు, వెదురుపట్టు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. గడపగడపకూ వెళ్లి కరపత్రాలు అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎంపీ మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో జెడ్పీటీసీ రమేష్, నాయకులు భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోపిరెడ్డి, సురేష్‌రెడ్డి, మధురెడ్డి, వెంకటరమణయ్య, ప్రసాద్ రెడ్డి, భారతి, నరసింహారెడ్డి, రాహుల్‌రెడ్డి, బాలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌దే

ఓజిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇస్తే నూటికి నూరు శాతం అమలుచేస్తారని జేసీఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్‌బాషా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కొండూరు దామోదర్‌రాజు అన్నారు. మండలంలోని రాచపాళెం గ్రామంలో సర్పంచ్ ముపాళ్ల శారదమ్మ ఆధ్వర్యంలో నాయకులు గురువారం ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో సచివాలయ కన్వీనర్ మనోహర్‌రాజు, నాయకులు దేవరాజు, మురళిరాజు,శ్రీనివాసులురాజు పాల్గొన్నారు.



నాయుడుపేట: ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు సంజీవయ్య, గురుమూర్తికి గజమాలతో స్వాగతం పలుకుతున్న స్థానికులు



పట్టణంలో ఓటడుగుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు



దొరవారిసత్రం : ప్రచారంలో దువ్వూరు







ఓజిలి: రాచపాళెంలో ప్రచారం చేస్తున్న జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, నాయుడుపేట: పట్టణంలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక, నాయుడుపేట: గ్రామాల్లో ప్రచారం చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, సంజీవయ్య